## నూతన జంటను ఆశీర్వదించిన ప్రముఖులు



8లో..

సంపుటి : 04 | సంచిక : 55
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
నవంబర్ 13, 2024

వరంగల్ వాయిస్
Evening Daily

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## సమష్టి కృషితో బాలల రక్షణ

(నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా)

# స్వయంభూ స్వామికి సవాలక్ష సమస్యలు





వివరాలు 2లో..

- కాలగర్భంలో గోవిందరాజుల గుట్ట
- పాలకులు, అధికారుల నిరాదరణకు నిలువెత్తు సాక్ష్యం
- స్వామి వారికి వందల ఏళ్ల నాటి చరిత్ర
- కాకతీయ రాజులకంటే ముందే నిర్మించిన ఆలయం
- ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్న స్వామివారి రథం
- అభివృద్ధికి మంత్రి సురేఖ అడుగులు వేయాలంటున్న నగర ప్రజలు

వరంగల్ నగరానికి కేంద్ర బిందువుగా ఉన్న గోవింద రాజుల గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి సవాలక్ష సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఓరుగల్లు కేంద్రంగా పాలన సాగించిన కాకతీయ రాజులు శివాలయాలను కట్టించక ముందే ఈ ఆలయం ఉంది. ఈ గుట్టపై కొలువై ఉన్న గోవిందరాజస్వామికి వందల ఏళ్ల నాటి చరిత్ర ఉంది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడి సోదరుడిగా గోవిందరాజస్వామిని భక్తులు భావిస్తుంటారు. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన గోవింద రాజుల గుట్ట పాలకులు, అధికారుల నిరాదరణకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. ధూపదీప నైవేద్యాలకు కూడా పూజారులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ఆలయ గొప్పతనాన్ని దశదిశలా చాటేలా ఏడు అంతస్తుల్లో ఉన్న స్వామివారి రథానికి గొప్ప చరిత్రే ఉంది. స్వామివారు ప్రతి యేడు రథంపై ఊరేగుతూ ప్రజల కష్టాలను పారద్రోలడంతోపాటు వారికి అష్ట ఐశ్వర్యాలు ఇస్తారని ప్రతీతి. చారిత్రక నేపథ్యం కలిగిన స్వామివారి రథం నేడు అత్యంత దయనీయ స్థితిలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చెట్టు నీడలో దర్శనమిస్తోంది. తూర్పు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నందున ఆమె కాలంలోనైనా ఆలయ అభివృద్ధికి బాటలు పడతాయని ఓరుగల్లు భక్తులు భావిస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి



## ఏందన్నా.. మీ మనవడు బరువున్నడే..

ఏందన్నా.. మీ మనవడు బరువున్నడే.. అన్న మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా నవ్వులు విరిసాయి. బుధవారం కోడం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరైన సురేఖ వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి మనవడు శ్రీదీప్ ను ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా సరదాగా సురేఖ అన్న మాటలతో ఆ ప్రాంతమంతా నవ్వులతో నిండిపోయింది.

–వరంగల్ వాయిస్, వరంగల్




8లో..

## విద్య, వైద్యంలో సమూల మార్పులు

- అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం
- దిశ కమిటీ చైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## బీరప్ప దేవాలయం నవీకరణ

- పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
- ఘన స్వాగతం పలికిన కురుమ కులస్తులు



6లో..

# స్వయంభూ స్వామికి.. సవాలక్ష సమస్యలు



- కాలగర్భంలో గోవిందరాజుల గుట్ట
- పాలకులు, అధికారుల నిరాదరణకు నిలువెత్తు సాక్ష్యం
- స్వామి వారికి వందల ఏళ్ల నాటి చరిత్ర
- కాకతీయ రాజులకంటే ముందే నిర్మించిన ఆలయం
- ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్న స్వామివారి రథం
- అభివృద్ధికి మంత్రి సురేఖ అడుగులు వేయాలంటున్న నగర ప్రజలు



**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** గోవిందరాజుల గుట్ట ఒక చారిత్రక ప్రదేశం. ఇది హిందువులకు పవిత్రమైన స్థలం. వరంగల్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ లకు కూతవేటు దూరంలోనే ఉన్న ఈ గుట్ట కాకతీయుల రాజులకంటే ముందునుండే ప్రత్యేకతను సంతరించుకుంది. కాకతీయ రాజులు శివభక్తులు. వారు ఓరుగల్లులో శివాలయాలను కట్టించక ముందే ఈ ఆలయం ఉన్నట్లు చరిత్రకారులు చెప్పుకొస్తున్నారు. ఈ గుట్టపై కొలువై ఉన్న గోవిందరాజస్వామికి వందల ఏళ్ల నాటి చరిత్ర ఉందని, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడికి స్వయాన సోదరుడిగా ఆయనను భక్తులు భావిస్తుంటారు. శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి స్వయంభుగా ఈ కొండపై వెలిశాడని చరిత్ర చెబుతోంది.

## దక్షిణ భారతంలో రెండో స్వయంభూ దేవాలయం..

స్వయంభుగా వెలసిన శ్రీ గోవిందరాజ స్వామి ఆలయాలు దక్షిణ భారతదేశంలో రెండే రెండు ఉన్నాయి. అందులో ఒకటి తిరుపతిలో ఉండగా మరొకటి వరంగల్ లో ఉంది. ఈ గోవిందరాజ స్వామి వారిని జైనులు తమ ఆరాధ్య దైవంగా భావించి పూజించేవారు. అయితే 11వ శతాబ్దం చాళుక్యుల పాలనలో ఓ రాజు కలలో గోవిందరాజ స్వామి ప్రత్యక్షమై కొండపై వెలిశానని చెబుతారు. దీంతో ఆ చాళక్య రాజులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పుకొంటున్నారు. ఈ గుట్టపై శయన భంగిమలో ఉన్న గోవిందరాజస్వామితో పాటు ఆదిశేషుడు, నారదుడు, శ్రీదేవి, భూదేవి, నీలాదేవిలు కూడా దర్శనమిస్తున్నారు. దీనికి మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వివాహానికి కుబేరుడు ధన సహాయం చేయగా ఆ ధనాన్ని కొలిచే పనిని గోవిందరాజ స్వామి చేపట్టారు. కుబేరుడు ఇచ్చిన ధనాన్ని కొలిచి అలసిపోయిన గోవిందరాజు స్వామి ఇక్కడికి వచ్చి ఈ కొండపై విశ్రాంతి తీసుకుని ఇక్కడే వెలిశారని పూర్వికులు చెప్పుకొచ్చారు.

## వసతులేవి..

కొండపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామిని దర్శించుకోవాలంటే పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. కొండపైకి మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేసినా వాటిని ఎక్కలేక భక్తులు ఢీలా పడుతున్నారు. దీంతో కొండపైకి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవారే కరువయ్యారు. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ మాసంలో స్వామి వారికి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఈ సమయంలో మాత్రం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు సంఖ్య గణనీయంగా పడిపోవడంతో ఆదాయం లేక ధూప, దీప నైవేధ్యాలు కరువవుతున్నాయి. స్వామి వారికి నిత్యం ఉదయం పాల భోగం, మధ్యాహ్నం మహా నైవేధ్యం, సాయంత్రం మహారాధన నిర్వహిస్తున్నట్లు అర్చకులు చెప్పుకుంటున్నా అందులో నిజం లేదంటున్నారు



భక్తులు. అయితే కొండపైకి బస్సు మార్గం ఏర్పాటు చేయడం ద్వారా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. దీనికోసం సర్వేలు నిర్వహిస్తున్నారు తప్ప కార్యాచరణ మాత్రం జరుగడంలేదు.

## రథానికి ప్రత్యేక గుర్తింపు..

గోవిందరాజుల స్వామి రథానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారిని మూడు రోజుల పాటు రథంపై నగర పురవీధుల్లో ఊరేగిస్తారు. ఏడు అంతస్తులు కలిగిన రథం పురవీధుల్లో ఊరేగుతుంటే భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికి కొబ్బరి కాయలు కొట్టేవారు. అయితే ఏడు అంతస్తుల్లో ఉన్న రథం నగరంలో పర్యటించడం కష్టంగా మారడంతో దానిని నాలుగు అంతస్తులకు తగ్గించారు. అయితే గోవిందరాజుల స్వామికి రథానికి ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఇంతటి ప్రాశస్తం కలిగిన రథంపై దేవాదాయ శాఖ అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. రథానికి ప్రత్యేక షెడ్డు నిర్మించినప్పటికీ స్థానికంగా ఉండే కొందరి స్వార్థ బుద్ధితో దానిని చెట్టు కింద పార్క్ చేశారు. దీంతో రథం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దయనీయ స్థితిలో ఉంది. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని రథాన్ని దానికోసం ప్రత్యేకంగా నిర్మించిన షెడ్డులో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## మంత్రి పైనే ఆశలు..

స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నందున స్వయంభుగా వెలసిన శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అభివృద్ధికి అడుగులు పడుతాయని ఓరుగల్లు భక్తులు ఆశిస్తున్నారు. యుద్ధప్రాతిపదికన గుట్టపైకి వాహనాలు వెళ్లేలా రహదారి మార్గం కల్పించాలని కోరుతున్నారు. అదే విధంగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతున్నారు. స్వామివారి సేవలో తరిస్తున్న పూజారులకు ఆదాయ మార్గం చూపించాలని అంటున్నారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న గోవిందరాజుల స్వామి ఆలయాన్ని హైదరాబాద్ లోని బిర్లా మందిర్ తరహాలో అభివృద్ధి చేస్తే స్వామి వారిని దర్శించుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని, ఆ దిశగా మంత్రి కొండా సురేఖ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## గోవిందాద్రి కొండపై కోటి దీపోత్సవం


**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 15న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనంత కోటి దీపోత్సవం, జ్వాలాతోరణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి తెలిపారు. ఈ మేరకు బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అనంత కోటి దీపోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్తీక మాస ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, తోట హరీష్, సిలువేరు శ్రీనివాస్, ఎండి.ఆయుబ్, సయ్యద్ వశీం, దౌడు నాగరాజు, గోవిందరాజస్వామి ఆలయ అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, వరయోగుల ప్రసాద్, వరయోగుల మురళీకృష్ణలతోపాటు భక్తులు అధఇక సంఖ్యలో పాల్గొని అనంత కోటి దీపోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నార్త్ నాందేడ్ పరిశీలకుడిగా రామకృష్ణ సోద

### ఏఐసీసీ ప్రకటన



**వరంగల్ వాయిస్, పరకాల :** సీనియర్ నాయకుడు, పరకాల మునిసిపల్ చైర్ పర్సన్ అనిత భర్త రామకృష్ణ సోదను నార్త్ నాందేడ్ నియోజకవర్గం పరిశీలకుడిగా నియమిస్తూ ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేశ్ లిలోతియ ఉత్తర్వులు జారీ చేశారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని అన్ని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమిస్తోంది. ఇందులో భాగంగానే రామకృష్ణ సోదను నార్త్ నాందేడ్ పరిశీలకుడిగా నియమించారు. వీరు ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ఎస్సీ సామాజిక వర్గాలతో చర్చలు జరిపి అధిక మొత్తంలో వారు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసేలా కృషి చేయాల్సి ఉంటుంది. అయితే రామకృష్ణ సోదను నార్త్ నాందేడ్ పరిశీలకుడిగా నియమించడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమర్థవంతమైన నాయకుడు పరిశీలకుడిగా పోవడంతో ఆశించిన మేర కాంగ్రెస్ లాభపడుతోందంటున్నారు.







## పకడ్బందీగా గ్రూప్-3 పరీక్షలు

- పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్–3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ ఇంచార్జి విజయలక్ష్మి రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వ ప్రసాద్ పాల్గొనగా హనుమకొండనుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, నవంబర్ 13, 2024

# త్యాగానికి ప్రతీక రక్తదానం : లయన్ కన్న



**వరంగల్ వాయిస్, జనగామ :** రక్త దానం చేయడం త్యాగానికి ప్రతీక అని రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యదర్శి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు గాదె నర్సింహులు అధ్యక్షతన బుధవారం జరిగిన వివిధ సేవా కార్యక్రమాలలో కన్నా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గుర్తింపు పొంది సన్మానం పొందిన పారిశుధ్య కార్మికులు అదృష్టవంతులని అన్నారు. ఈ రోజు క్లబ్ పూర్వ అధ్యక్షుడు లయన్ కామిని శ్రీనివాస్ బాబు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాసు బాబును అభినందించారు. వీరి స్ఫూర్తితో క్లబ్ కార్యదర్శి వి.వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు కామిని ప్రసాద్ తో పాటు 11మంది యువకులు రక్తదానం చేశారు. రక్తనిధి వైద్యాధికారి డా.పి.కరుణాకర్ రాజు దాతలను అభినందించారు. స్థానిక రైల్వే స్టేషన్ కూడలి వద్ద 45 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసరార్థులకు తగిన సూచనలు చేశారు. స్థానిక సంజీవిని ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఎం.రవి, కే.ప్రభాకర్, శివ సాయి, బి.ఎల్లమ్మ, ఏ.పోశమ్మలను జ్ఞాపికలు బహూకరించి సన్మానించడం జరిగింది. పూర్వ గవర్నర్ లయన్ కన్నా పరశురాములుతో పాటు పూర్వ రీజియన్ చైర్మన్లు ఏ.నర్సిరెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు, కార్యదర్శి వి.వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బాండ భిక్షపతి, వారి టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.గౌతం రెడ్డి, వేమల్ల నర్సింహా రెడ్డి, దాసరి సుమన్, కామిని శ్రీనివాస్ బాబు, కాముని భరత్, కామిని రింక్కు, చరణ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.


## రైతుల బాధలు పట్టని ఎమ్మెల్యే

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** రైతులు మార్కెట్లలో, ఐకేపీ సెంటర్లలో ధాన్యం ఆరబెట్టుకుంటూ అష్ట కష్టాలు పడుతుంటే ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి బాధలు పట్టించుకోకుండా పార్టీ కార్యక్రమాలు, ప్రమాణస్వీకారోత్సవాల్లో పాల్గొంటూ తిరుగుతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి విమర్శించారు. పేరుకు మాత్రమే ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంభోత్సవం అంటూ ఫొటోలకు ఫోజులిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు తప్ప రైతుల బాధలు చూడకపోవడం చాలా బాధాకరమని మహేందర్ రెడ్డి అన్నారు. గత 15 రోజులుగా మార్కెట్లలో ధాన్యం పోసి వాటిని ఆరబెట్టుకుంటూ రైతన్న అష్ట కష్టాలు పడుతుంటే ఇప్పటివరకు కాంటాలు ప్రారంభించకుండా అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. రైతు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదన్నారు.

## రేపు చెల్పూర్ కు ఎమ్మెల్యే జీఎస్సాఆర్



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని చెల్పూర్ లో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ రాజేందర్ తెలిపారు .రూ. ఒక కోటి 50 లక్షలతో నిర్మించిన సదరు భవనాన్ని ప్రారంభించి వైద్య సేవలను వినియోగంలోకి తేనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుగులోతు రన్ సింగ్ కుమార్తె వివాహానికి మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఆయన సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి హాజరై నూతన వస్త్రాలు అందజేసి పెళ్లి కుమారుడికి కుమార్తెకి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ బిక్కు నాయక్, మాజీ ఎంపీటీసీ మస్తాన్, గడ్డల రాము, వేల్పుల స్టాలిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిగా పిల్లి క్రిష్టఫర్ నియామకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత ముప్పై సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాలలో అణగారిన ప్రజల కోసం నిరంతరం పనిచేసిన పిల్లి క్రిష్టఫర్ ను గుర్తించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పూసల రవికుమార్, అలాగే కేంద్ర ప్రభుత్వ న్యాయ సహాయశాఖ మంత్రి శ్రీరామ దాసు అతవలె, క్రిష్టఫర్ సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించి, నియామక పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించి, నియామక పత్రం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంధన్ హాస్పిటల్ ను తక్షణమే సీజ్ చేయాలి

### ➲ ఏఐఎఫ్ డీఎస్ నేత గడ్డం నాగార్జున



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బంధన్ హాస్పిటల్ ను తక్షణమే సీజ్ చేసి డాక్టర్ల పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఓంకార్ భవన్ వరంగల్ కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ జర్నలిస్ట్ కృష్ణ కడుపు నొప్పి వస్తుందని హనుమకొండ పట్టణ ప్రాంతంలో ఉన్నటువంటి బంధన్ హాస్పిటల్ కు వెళ్లారు. ఆ హాస్పిటల్ వైద్యులు పరీక్షలు చేసిన అనంతరం అపెండెక్స్ ఆపరేషన్ చేయాలని చెప్పారు. అప్పుడు జర్నలిస్ట్ కృష్ణ హాస్పిటల్ లో అడ్మిట్ కావడం జరిగింది. ఆ హాస్పటల్ వైద్యులు అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది కానీ, ఆపరేషన్ జరిగిన 24 గంటల తర్వాత కూడా శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ కావడం గమనించిన కుటుంబ సభ్యులు ఇక్కడ వైద్యుల నిర్లక్ష్యంపై అప్రమత్తమై వరంగల్ హంటర్ రోడ్డు మెడికవర్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ కూడా ఆ వైద్యులు పట్టకుంటే కుటుంబ సభ్యులు హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి వైద్యం అందించారు. హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్టులు చేయగా ఆపరేషన్ ఫెయిల్ అయిందని, అందుకనే జర్నలిస్ట్ కృష్ణ పెద్దప్రేగు రంధ్రం పడి శరీరం మొత్తం వాపులు వచ్చాయని నిర్ధారించారు. దాదాపుగా జర్నలిస్ట్ కృష్ణ చావు అంచులకు వెళ్లి రావడం జరిగింది. ఈ విధంగా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి బంధన్ హాస్పిటల్ ను తక్షణమే సీజ్ చేసి ఆ వైద్యులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

## బంధన్ హాస్పిటల్ పై ఐఎంఏకు ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బంధన్ హాస్పిటల్ లో తనకు జరిగిన అన్యాయంపై బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాళిప్రసాద్ కు బాధితుడు జర్నలిస్టు కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూలంగా స్పందించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళిప్రసాద్ మాట్లాడుతూ బాధితుడు ఇచ్చిన బంధన్ హాస్పిటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో చర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం ఇచ్చే సమయంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు ప్రజల సంపూర్ణ మద్దతు



**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేకు ప్రజలు సంపూర్ణంగా సహకరించి పూర్తి సమాచారాన్ని అందజేయాలని పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కోరారు. 2వ రోజు బుధవారం పట్టణంలోని ఒకటో వార్డులో పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం జరిగింది. ఒకటో వార్డు ప్రజలు పూర్తి సమాచారంతో వివరాలను తెలియపరచాలని కోరారు. కుటుంబ సమగ్ర సమాచారాన్ని అందివ్వడం వలన నిరుపేద ప్రజలకు ప్రభుత్వంచే సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, తద్వారా నిరుపేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించేందుకు ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు శిరీష, షమీం, వార్డులోని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మామిడాల బాలకృష్ణకు మద్దుతు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష ఎన్నికల బరిలో అభ్యర్థిగా మామిడాల బాలకృష్ణ బుధవారం అడహక్ కమిటీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో దాదాపుగా అన్ని ఏరియాల నుంచి నాయి బ్రాహ్మణ సోదరులు హాజరై మామిడాల బాలకృష్ణకు మద్దతు తెలియజేశారు.

## 27 డివిజన్ బీజేపీ కార్యశాల మీటింగ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 27 డివిజన్ లో తమ్మిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ మీటింగ్ లో ముఖ్యఅతిథి మాదాసి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, డివిజన్ జనరల్ సెక్రటరీ ఉప్పల సురేందర్, నాగ రామ్ చందర్, బండి నగేష్, బండి సుజాత, సుర శ్రీనివాస్, కుడికాల కుమార స్వామి, బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాళోజీది ధిక్కార స్వరం

◆ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాళోజి నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజి నారాయణరావు జీవిత చరిత్ర, ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘమని, ఆయన తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచారని, ఎందరో మహనీయులు తెలంగాణ వ్యాప్తంగా వారి జీవిత చరిత్రలను తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పాఠ్యపుస్తకాలో కూడా చేర్చామని గుర్తు చేశారు. తుది శ్వాస వరకు కూడా సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. కాళోజి నారాయణరావు పేరిట విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజి విజ్ఞాన కేంద్రం నిర్మిస్తామంటే 300 గజాల స్థలం కూడా ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున కాళోజీ కళా క్షేత్రం నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, ఉడుతల సారంగపాణి, నాయకులు సదాంత్, రవీందర్రావు, నార్లగిరి రమేష్, పరశురాములు, రమేష్, నయీముద్దీన్, మహమూద్, విద్యార్థి నాయకులు ప్రశాంత్, రాకేష్, వీరస్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖను హనుమకొండ రామ్ నగర్ లోని వారి నివాసంలో కలిశారు. నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని మంత్రి సురేఖను కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సురేఖతో చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

## కమలాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా దేశిని ఐలయ్య



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కమలాపురం మండలం అగ్రికల్చర్ మార్కెట్ నూతన పాలకమండలి నియామకం జరిగింది. ఈ నియామకంతోని 113 నూతన మార్కెట్ పాలక మండలాలు నియమించడం జరిగింది. ఈ పాలకమండలిలో మార్కెట్ చైర్మన్ గా ఝాన్సీ, పాలకమండలి సభ్యులందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని, మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తామని మనస్ఫూర్తిగా ఇచ్చిన కర్తవ్యాన్ని నిలబెడతానని దేశిని ఐలయ్య తెలిపారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రం లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి 102 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జె.కిషన్ రావు, డా.మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, శ్రీకాంత్, నర్సింహా చారి, పోశాలు, సుమంత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని దౌలత్ నగర్ శివారులో అక్రమంగా మట్టి తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపి అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. పెద్ద పెద్ద యంత్రాల సహాయంతో మట్టిని తవ్వి టిప్పర్లతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అధికారుల వ్యవహార శైలి కారణంగానే మట్టి తవ్వకాలు సాగుతున్నాయని స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వరంగల్ వాయిస్ ప్రతనిధి స్థానిక తహసీల్దార్ ను ఫోన్ లో సంప్రదించంగా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు స్థానిక పోలీసుల నుంచి సమాచారం తెలిసిందన్నారు. ప్రస్తుతం సెలవులో ఉన్నానని, మట్టి తరలింపు విషయంలో అధికారులను పంపి తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## గీత కార్మికుడికి విరిగిన కాళ్లు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** మండలంలోని బొల్లికుంట గ్రామంలో కల్లు గీత వృత్తిలో భాగంగా మంగళవారం తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లిన నిరుపేద కుటుంబానికి చెందిన పెరుమాండ్ల రాజు తండ్రి సాంబయ్య అనే కల్లు గీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి జారి పడగా అతడి రెండు కాళ్లు విరగడం జరిగింది. విషయం తెలుసుకున్న సోల్తి రాజు గౌడ్, గ్రామస్థులు బాధితుడిని 108 ద్వారా వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. రెండు కాళ్లు విరగగా అతడికి వైద్యులు చికిత్స చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజును గౌడ సంఘాల పెద్దలు సహాయ సహకారాలు అందించాలని, అలాగే ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మరిగంటి యాదగిరాచార్యులు సంతాప సభ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ అబ్బనికుంటలోని రైతు సంఘ భవనంలో రైతాంగ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన ఆర్థిక, సామాజిక విశ్లేషకుడు కామ్రేడ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరాచార్యులు సంతాప సభ తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ గా ఉంటూనే పీడిత రైతుల సమస్యలపై నిరంతరం పోరాడాడని, రైతు ఆత్మ హత్యలపై పరిశోధన చేసి పుస్తకాలను రచించి రైతులకు అందచేసి రైతులను ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని చైతన్యవంతం చేశాడని ఉద్ఘాటించారు. మరో ముఖ్య అతిథి నున్న అప్పారావు మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ అయి ఉండి కూడా సాధారణ జీవితం కొనసాగిస్తూ, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సహాయం చేసేవాడని, పింగిలి కాలేజీ విద్యార్థులు స్వచ్ఛమైన నీరు తాగేందుకై మంచి నీటి శుద్ధీకరణ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. మరో ముఖ్య అతిథి వారి ఇంటి అల్లుడైన రామినేని రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ యాదగిరాచార్యులు తెలంగాణ రైతు సంఘం ముఖ్య సలహాదారులుగా పది సంవత్సరాలు సేవలు అందించారని, ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు సోమ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులను వెంటాడుతున్న సమస్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన పరిష్కారం చూపాలని, ఇప్పటికీ రాష్ట్రంలో రైతులు వారి భూములకు హక్కు పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సంతాప సభలో పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నగేష్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఊరటి హంసాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి సుధాకర్, కోశాధికారి చిర్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, మోకెడే పీరయ్య, సోమిడీ సాంబయ్య, నల్ల విజయ్, లడే మోహన్రా వు, గుండెకారి రాజేశ్వర్ రావు, బొల్లె ఎల్లయ్య, బర్పటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

బుధవారం, నవంబర్ 13, 2024

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలని, అన్ని విభాగాలలో ఆర్ఓఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని, జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డీఆర్ డీఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓలు గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి.సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జడ్పీ సీఓ పురుషోత్తం, డీఆర్డీఓ మధుసుదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, డీహెచ్ఓ మరియన్న, సీపీఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డీపీఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కులగణనతో దేశం చూపు తెలంగాణ వైపు



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన సర్వే ప్రశాంతంగా జరుగుతుంది. బుధవారం కొమ్మాల గ్రామంలో సర్వేలో ఇంటింటా తిరుగుతూ అధికారులు కార్యదర్శి శంకర్రావు ఎనిమిరేటర్ రాయపూడి చంద్రమౌళిలతో కలిసి జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ పాల్గొన్నారు. ప్రజలు సర్వేకు వచ్చిన ఎనిమిరేటర్లకు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారని తెలిపారు. కులగణన ద్వారా రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సామాన న్యాయం జరుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో కులగణనకు మొట్టమొదటిసారి సర్వే తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. తద్వారా రాబోయే రోజులలో దేశమే తెలంగాణ వైపు చూస్తూ మాకు సమాన న్యాయం కోసం కులగరణ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుని ప్రభుత్వాలపై యుద్ధం చేస్తారని వివరించారు. పార్లమెంటులో కులగణన పై రాహుల్ గాంధీ తన గొంతెత్తి మాట్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా అణగారిన వర్గాలకు, బీసీలకు వ్యతిరేకిగా ప్రధాని మోడీ, బీజేపీ మారాయని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చేసే విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరని సాయిలి ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సతీష్, బస్కి మహేందర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో సత్తా చాటిన విలియం కేరి విద్యార్థి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగిన 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్ పోటీల్లో హనుమకొండ విలియం కేరి బాప్టిస్ట్ హైస్కూల్ విద్యార్థి జి.దేవనాయక్ సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టుకు వైస్ కెప్టెన్ గా తన వంతు పూర్తి బాధ్యత నిర్వర్తించి వరంగల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచేలా చేశాడు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు పోతుల ప్రవీణ్ కుమార్ ను విద్యార్థిని పాఠశాల ఇంచార్జి కె.విద్యాకర్, ప్రధానోపాధ్యాయుడు టి.ఎం ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి మాట్లాడుతూ ఈ రోజుల్లో క్రీడలే ఆరోగ్యానికి పునాదన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత విద్యతో పాటు అన్ని రంగాలలో ప్రోత్సాహిస్తు వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కందికొండ జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు జరగబోయే కందికొండ జాతరకు ముందస్తు ఏర్పాట్లపై బుధవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుంచి జాతర ముగిసే వరకు వైద్యపరమైన సేవలు అందించాలని ఆదేశించారు. నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, అందులో వైద్యాధికారులను, పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయటంలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అంతకు ముందు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి కందికొండ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సీహెచ్ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, పల్లె దవాఖాన వైద్యాధికారులు, కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో 23 మందికి జరిమాన

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఆరుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.5500 జరిమాన విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో 23 మందికి రూ.31,800 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన చింతకింది ఎల్లయ్య కుటుంబ సభ్యులను బుధవారం పద్మశాలి సంఘం రాష్ట్ర నేత కంచన పెల్లి చేనేత సొసైటీ మాజీ ఛైర్మన్ రాపోలు రామ్మూర్తి నేత పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి చేనేత కుటుంబంలో పుట్టిన ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, చింతకింది భిక్షపతి నేత, రాపోలు సురేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా సగర సంఘం రద్దు

## అడహాక్ కమిటీ ఏర్పాటు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సగర సంఘం హనుమకొండ, వరంగల్ జిల్లా కమిటీ రద్దయింది. బుధవారం హనుమకొండలోని సగర భవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం పలు అంశాలపై తీర్మానాలు చేసింది. జిల్లా అధ్యక్షుడు పొట్లపల్లి సురేష్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాల పరిమితి పూర్తి కావడంతో జిల్లా కమిటీని రద్దు చేస్తూ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించింది. తిరిగి హనుమకొండ జిల్లా ఎన్నికలు వచ్చేనెల డిసెంబర్ 8న నిర్వహించాలని కార్యవర్గం తీర్మానించింది. ప్రస్తుత కమిటీని రద్దు చేస్తూ అడహాక్ కమిటీని ఏర్పాటు చేస్తూ కార్యవర్గం ఆమోదం తెలిపింది. అడహాక్ కమిటీ హనుమకొండ జిల్లా సగర సంఘం కన్వీనర్ గా సగర ధర్మకర్తల మండలి ఛైర్మన్ సీతా కమలాకర్ రావు సగర, కో కన్వీనర్లుగా వడ్లకొండ కుమారస్వామి సగర, కురిమిండ్ల సదానందం సగర, సీతా రమేష్ సగర లు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో సగర సంఘాలను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. హనుమకొండ లో జరిగిన సగర జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది సగరులను ఏకం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా కోశాధికారి దుభ్యాల వాసు సగర, సంఘ సీనియర్ నాయకులు కోపంపల్లి మల్లేశం సగర, గుంటి శ్రీనివాస్ సగర, సీతా రాజ్ కుమార్ సగర, రాచమల్ల శ్రీనివాస్ సగర, రామకృష్ణ సగర, అందుకుల శ్రీనివాస్ సగర, కోడిపాక గణేష్ సగర, రుద్రమ దేవి సగర, సోమ కరుణ సగర, కవిత సగర, దుంపల మహేందర్ సగర, మంగనూరి రఘు సగర, శుభ్యాల శివ సగర తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప దేవాలయంలో పూజలు

### పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

### ఘన స్వాగతం పలికిన కురుమ కులస్తులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా దేశాయిపేటలోని బీరప్ప దేవాలయం నవీకరణ అనంతరం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. దేవాలయానికి చేరుకున్న మంత్రికి కురుమ కులస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేఖ బీరప్ప, అక్క మహంకాళి, పోషమ్మ, నాగమయ్య దేవతల విగ్రహావిష్కరణ పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు మంత్రి సురేఖకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఉత్పత్తి కులాల సంక్షేమం, ప్రగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సబ్బండ వర్గాల వికాసమే ధ్యేయంగా కార్యాచరణను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేసే కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి సురేఖ అన్నారు. దేవాలయాల్లో కనీస సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఆదరించేలా దేవాలయాలను తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. కురుమ కులస్తుల కోరిక మేరకు దేశాయిపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపడుతానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.



# పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు

### కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అభివృద్ధి పనులలో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే పేర్కొన్నారు. బుధవారం బల్దియా ఆధ్వర్యంలో 57వ డివిజన్ లో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా, 57వ డివిజన్ లోని గాంధీనగర్ ఎం ప్రాంతంలో నిర్మించిన అంతర్గత రోడ్లు, డ్రైన్ల నాణ్యత, రోడ్డు వెడల్పు, లోతు పరిశీలించారు. ఎంబీ రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. కమిషనర్ వెంట ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఇంచార్జి ఈఈ సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమం

### ◆ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రాంతేతరుడు మోసం చేస్తే ప్రాంతం పొలిమేర దాటించే వరకు తరిమికొట్టు, ప్రాంతం వాడే మోసం చేస్తే పొలిమేరలోనే బొందపెట్టు కాళోజి నినాదమే మాదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ( ప్రజా భవన్) లో కాళోజీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహోన్నతమైన కాళోజి తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక గరిమను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని, గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమని కొనియాడారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నెల 19న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాళోజి నారాయణరావు కళాక్షేత్రాన్ని ప్రారంభించుకుంటున్నామని గుర్తు చేశారు. అనంతరం నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు





అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, తోట వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన..

**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** నగరంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట నందిహిల్స్ లో రూ.56లక్షల నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలనీ సంబంధిత కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇటీవల నందిహిల్స్ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట ఇచ్చిన ప్రకారం కేవలం 20రోజుల్లోనే నిధులను కేటాయించడం పట్ల స్థానిక కాలనీ వాసులు ఎమ్మెల్యే నాయినికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మా రెడ్డి, కాలనీ అధ్యక్షులు రావుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, కాలనీ నాయకులు సుబ్బరాజు, జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జి.జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, మల్లయ్య, మోహన్ రావు, జనార్దన్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, దుర్గారావు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కరాటే ఛాంపియన్ షిప్ లో ఆర్డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ఈ నెల 7 నుంచి 10 వరకు గోవాలో మపుసాలో జరిగిన ఎఫ్ ఎస్ కేఏ ప్రపంచ కప్ కరాటే ఛాంపియన్ షిప్ లో ఆర్డీఎఫ్ రోళ్లకల్ హైస్కూల్ నుంచి ఏ.అభినయ్, జే.వివేక్ పాల్గొనగా ఏ.అభినయ్ కటా, కుమిటి అండర్-12 బాలుర విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించాడు. జే.వివేక్ అండర్-13 బాలుర విభాగం కుమిటిలో ఒక సిల్వర్, ఒక బ్రోంజ్ మోడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాషబోయిన రాములు వారిని బొకేస్ తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు ఆటలు పాటలు ఇతర రంగాల్లో



కూడా రాణించాలని, విలువలతో కూడిన సమాజాన్ని రూపొందించడం విద్యార్థులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రమేష్, పీఈటీలు సురేష్, సునీల్, అసిస్టెంట్ హెచ్ఎం ఈ.రమేష్, పీఎస్ ఇంచార్జి జె.బాలరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**వరంగల్ వాయిస్, ములుగు :** నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. తాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్




స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 2173 మంది గ్రూప్-3 పరీక్షలు రాయనున్నారని, 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమిషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి పి.సంపత్ రావు, ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపరిండెంట్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ టు బ్యాక్.. బిజీగా



## డబ్బింగ్ స్టుడియోలో రష్మిక..



కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ బ్యూటీ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న స్టిల్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్‌ను షేర్ చేసుకుంది. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌ప్రీరియన్స్ అందించడం పక్కా. వెయిట్ చేయలేక పోతున్నానంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్నా. ఇప్పుడీ స్టిల్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు పుష్ప మూవీ లవర్స్. ఫస్ట్ పార్టుకు సూపర్ హిట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే విడుదలైన పాటలు చెబుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## బహుబలి-2ని పుష్ప-2 బీట్ చేస్తుందా..?

ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్ఆర్ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



# మరో మగాడే లేనట్లు..

టెలివిజన్ నటి రూపాలీ గంగూలీ..సారాభాయ్ వర్సెస్ సారాభాయ్, అనుపమ అనే సీరియల్స్‌తో ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో 'ప్రేమంటే ఇంతే' అనే సినిమాలో కూడా ఒక కీలక పాత్రలో నటించింది. టెలివిజన్ ఇండస్ట్రీలోనే రిచెస్ట్ నటిగా రూపాలీ రికార్డ్ క్రియేట్ చేసింది. 2013లో వ్యాపారవేత్త అయిన అశ్విన్ కె వర్మను వివాహం చేసుకుంది. అయితే అప్పటికే అశ్విన్‌కు పెళ్లి అయ్యి ఒక కుమార్తె కూడా ఉంది. ఆమె పేరే ఇషా. అయితే రూపాలీ గురించి అశ్విన్ మొదటి భార్య కూతురు అయినా ఇషా ఒక వీడియోలో సంచలన వ్యాఖ్యలు చేసింది. ''నా తండ్రిని ఆమె దూరం చేసింది. నా తల్లికి అన్యాయం చేసింది. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకొని నా కుటుంబాన్ని విడగొట్టింది. రూపాలీ కోసమే మా నాన్న మలేషియా వదిలి ఇండియాకు వెళ్ళిపోయాడు. మరో మగాడే లేనట్లు.. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకోవడం తప్పు'' అంటూ మాట్లాడిరది. ఈ వీడియో నెట్టింట పెద్ద దుమారాన్నే రేపింది.



# స్పిరిట్ పై క్లారిటీ ఇచ్చిన వంగా ..



గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్ధంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.



# విద్య, వైద్యంలో సమూల మార్పులు



- అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం
- దిశ కమిటీ చైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని దిశ కమిటీ చైర్మన్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అధికారులకు సూచించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని వారిపై కొంత దృష్టి సారిస్తే ఇంకా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని క్రమం తప్పకుండా అమలు చేయాలన్నారు. ప్రతి రోజూ పాఠశాలకు పిల్లలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేరే కారణాలతో పాఠశాలకు రాని డ్రాప్ ఔట్స్ వివరాలు సేకరించి అవగాహన కల్పించి పిల్లల 100 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే ఎస్సెస్సీ పరీక్షల్లో మంచి జీపీఏతో అందరూ 100 శాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అదేశించారు. అటు కేంద్ర, రాష్ట్రాల నుంచి వచ్చే నిధుల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న అన్ని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ చార్జెస్ ప్రకారం మెనూ అనుసరించి పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్య విషయంలో ప్రత్యేక చొరువ చూపాలన్నారు.

### పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ..: నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ నగరంలోని ప్రతీ ఒక్క కాలనీలో ప్రతి రోజూ పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రతి రోజూ సానిటైజేషన్‌తో పాటు తర పారిశుధ్య పనులు నిర్వర్తించడం వారి బాధ్యత అన్నారు. రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి ఒక్క పైసా అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరం స్మార్ట్ సిటీ వైపు నడిచే విధంగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

### ప్రత్యేక శ్రద్ధ..: కడియం శ్రీహరి

ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ప్రతి రోజూ పాఠశాలకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, డ్రాప్ ఔట్స్ ని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు తగిన విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి..: కేఆర్ నాగరాజు

పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క విధి లైటు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగు నీరు అందేలా కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. ముఖ్యంగా కాజీపేట, బట్టుపల్లి, ఓఆర్ఆర్ పరిసర ప్రాంతాల్లో విధి దీపాలు లేవన్నారు. ప్రజలనుంచి ఎన్నో వినతులు అందుతున్నాయని యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ అశ్వనీ తానాజి వాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గేటెడ్ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ..

కాజీపేట, రాంపూర్ లో నూతనంగా నిర్మించ బోతున్న జీఎంఆర్ ముకుంద గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్ నిర్మాణ పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య–డాక్టర్ నజీర్ దంపతులు జ్యోతి వెలిగించి, భూమి పూజ చేశారు. అనంతరం ముకుంద గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్ బ్రోచర్ ను ఆవిష్కరించారు.

# నూతన జంటను ఆశీర్వదించిన ప్రముఖులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పరకాల పట్టణ వాస్తవ్యులు, ప్రముఖ ఆర్ అండ్ బీ కాంట్రాక్టర్ మధురకవి ఇంద్రా దేవి–నరసింహా మూర్తి దంపతుల పుత్రుడు, యూఎస్ఏలో ఎమ్మెస్ చేస్తున్న సూర్యతో జ్ఞాన శ్రీల వివాహం హంటర్ రోడ్డులోని కోడెం పంక్షన్ హాల్ లో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు రామకోటి, ఢీంబాయ్ టీవీ సీఈవో, తొమ్వాజా రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, వరంగల్ వాయిస్ ఎడిటర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, మన తెలంగాణ వరంగల్ జిల్లా ప్రతినిధి వల్లాల వెంకట రమణ, విశ్రాంత ఉపాధ్యాయుడు మంచె రమేశ్ తదితరులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరి దాంపత్య జీవితం ఆనందమయంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# సమష్ఠి కృషితో బాలల రక్షణ

**(నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా)**

బాలలు భావి భారత పౌరులు వారి భవితవ్యానికి కృషి చేయాలని స్వతంత్ర భారత ప్రథమ ప్రధానమంత్రి చాచా నెహ్రూ అన్నారు. నెహ్రూకు పిల్లలు అటే చాలా ఇష్టం. పిల్లలతో ఉన్నప్పుడు మనసు హాయిగా ఉంటుంది..ఏ పవిత్ర స్థలంలోనూ ఇంతటి శాంతి లభించదంటాడు చాచా. అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. అమాయకమైన ముఖాలు, మెరిసే కళ్ళల్లో దేశ భవిష్యత్తును చూడాలంటే వారి హక్కుల రక్షణ కోసం సమష్ఠి కృషి చేసినప్పుడే సాధ్యపడుతుంది. బాలల రక్షణ కోసం ప్రపంచ దేశాలు ఒకే వేదికపైకి వచ్చి పరిపరి విధాలుగా ఆలోచించి 20 నవంబర్ 1989న ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక ఆమోదించడం జరిగింది. భారతదేశం 11 డిసెంబర్ 1992న బాలల హక్కుల ఒడంబడికపై సంతకం చేసి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఒడంబడిక ప్రకారం 54 హక్కులను బాలలకు అందించడం జరిగింది. ఈ ఒడంబడికలో భాగంగా 1 నుంచి 46 వరకు ఉన్న హక్కులు బాలలకు సంబంధించినవి కాగా, 43 నుంచి 54 వరకు ప్రభుత్వం బాలల కొరకు అమలుపరచడానికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తుంది. ఈ హక్కుల ప్రకారం పిల్లలకు కుల, మత, లింగ, రంగు బేధం లేకుండా సమానంగా అందించబడ్డాయి. బాలల హక్కులకు సంబంధించి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందేహక్కు, పాల్గొనే హక్కును ప్రధానంగా చెప్పుకొవచ్చు.

### బాలులు ఎదుర్కొంటున్న సమస్యలు..

1)బాల కార్మికులు 2)బాల్యవివాహాలు
3)బాలల అక్రమ రవాణా
4)శారీరక, మానసిక, వేధింపులు
5) బాలలపై వేధింపులు
6)బాలికల పట్ల వివక్ష
7) లైంగిక వేదింపులు

14 ఏళ్లలోపు మరియు 15 నుంచి 18 సంవత్సరాల లోపు బాల బాలికలు ఎలాంటి పని చేయకూడదు, చేయించకూడదు. ఇది బాల కార్మిక చట్టం ప్రకారం నేరం. 18 సంవత్సరాలు నిండని బాలిక, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం నేరం. తల్లిదండ్రులకు తెలిసి గాని తెలియకుండా గాని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి అమ్మాయిలను తరలించడం నేరం. ఇది బాలల అక్రమ రవాణా కిందికి వస్తుంది. పిల్లలపై ఇళ్ళల్లో, పాఠశాలల్లో వేధింపులు సాధరణమైనవి, ఇవన్నీ చట్ట రీత్యా నేరం. ఆడుతూ, పాడుతూ చదువుకోవాల్సిన బాల్యం నేడు అనేక ప్రదేశాల్లో భిక్షాటన చేస్తున్నారు. ఇందుకు పేదరికం ఒక కారణమైతే వారి బలహీనతలు ఆసరా చేసుకొని కొంతమంది మాఫీయా ముఠాలుగా ఏర్పడి పిల్లలను అక్రమంగా తీసుకొచ్చి వారిని దివ్యాంగులుగా మార్చి పిల్లలతో భిక్షాటన చేయిస్తున్నారు. సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్ష ఇంకా కొనసాగడం బాధాకరం. చాలా కుటుంబాల్లో అమ్మాయిలను అబ్బాయిలను పెంచే విషయంలో ఈ వివక్ష ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలపై ఇళ్లల్లో, పాఠశాలలో సంరక్షణ కేంద్రాల్లో లైంగిక వేధింపులు హింస నిత్య కృత్యమైంది ఇది చట్టరీత్యా నేరం.

### అందుబాటులో ఉన్న చట్టాలు..

1)బాలల న్యాయ (రక్షణ సంరక్షణ) 2015
2)బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం(పోక్సో) 2012
3) బాలల అక్రమ రవాణా నిరోధక చట్టం(1956)
4)బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) సవరణ చట్టం 2016
5)బాల్య వివాహ నిరోధక చట్టం 2006
6)ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009

ఐక్యరాజ్యసమితి బాలల ఒడంబడికలో 11 డిసెంబర్ 1992 భారతదేశం సంతకం చేసి బాలల హక్కుల, చాచా నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. పరిరక్షణ కోసం కృషి చేస్తున్నప్పటికీ, నేడు బాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటునారు. అతి పెద్ద సమస్య లైంగిక వేధింపులు, అన్ సేఫ్ టచ్ గురికావడం. వీటితోపాటు సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలు పిల్లలపై పడడం మూలంగా సమస్యలకు కారణం అవుతోంది. భారత ప్రభుత్వం 2009లో ప్రవేశపెట్టిన సమగ్ర బాలల పరిరక్షణ పథకం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా అమలవుతోంది. బాలల రక్షణ గురించి వారి హక్కులను కాపాడడం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడుతుంది. సమగ్ర బాలలన పరిరక్షణ పథకం ద్వారా బాల రక్షణ కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యశాఖ, కార్మిక శాఖ, సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రామస్థాయి, మండల స్థాయి, డివిజన్ స్థాయి, పట్టణ స్థాయి, జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నది.

### ప్రభుత్వ పథకాలు..

1) సుకన్య సమృద్ధి యోజన
2) పిల్లలు లేని దంపతులు కేంద్ర దత్తత వనరుల విభాగం నుంచి చట్టబద్ద దత్తత
3)తల్లి తండ్రులను కోల్పోయి సంరక్షకుల దగ్గర ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా స్పాన్సర్షిప్
4) ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలకు లైసెన్స్ మంజూరు చేసి బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ
5) బేటి బచావో బేటీ పడావో

### సమష్ఠి కృషి అవసరం..

బాలల రక్షణ సంరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, సివిల్ సొసైటీ సంస్థలు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రధానంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలి. పిల్లలను ప్రేమాభిమానాలతో పాటు వారు ఎలాంటి ప్రలోభావాలకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు చిన్ననాటి నుండే నైతిక విలువలను పెంపొందిస్తే వారు పెరిగి పెద్దవారై దేశ దశ దిశ మార్చే ప్రతిభావంతులుగా నిలుస్తారు. ఆ దిశలో ప్రతి ఒక్కరూ బాలల రక్షణ, సంరక్షణకు కృషి చేస్తే ఆశించిన ఫలితం కనపడుతుంది.



- సౌరం ప్రవీణ్ కుమార్
(కవి, రచయిత, వ్యాఖ్యాత)
జిల్లా బాలల పరిరక్షణ విభాగం, హనుమకొండ,
9866198112

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com